క్లుప్తంగా

10న పూలే, అంబేద్కర్ సందేశ్‌యాత్ర



సందేశ్‌యాత్ర కరపత్రాలు ఆవిష్కరిస్తున్న కేవీపీఎస్ నాయకులు

పాతమంచిర్యాల: కులవివక్ష వ్యతిరేఖ పోరాట సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 10న పూలే, అంబేద్కర్ సందేశ్‌యాత్ర నిర్వహిస్తున్నట్లు కులవివక్ష వ్యతిరేఖ పోరాట సంఘం జిల్లా కార్యదర్శి దూర్కె మోహన్ అన్నారు. జిల్లా కేంద్రంలో సందేశ్‌యాత్ర కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బహుజన మహనీయులు పూలే, అంబేద్కర్ అందించిన సామాజిక న్యాయ ఎజెండాను జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలకు ప్రచారం చేయడానికి కేవీపీఎస్ పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎర్రోళ్ల నరేష్, ఉపాధ్యక్షుడు వంజరి గోపి, సామాజిక న్యాయవేదిక జిల్లా కన్వీనర్ రంగురాజేశం, నాయకులు రాజ్‌కుమార్, ప్రేంకుమార్, మహేష్ పాల్గొన్నారు.

రేపు నిరసన దీక్ష

మంచిర్యాలటౌన్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం, తెలంగాణ ప్రభుత్వ పెన్షన్‌దారుల సంయుక్త కార్యచరణ సమితి ఆధ్వర్యంలో పలు డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ ఈ నెల 10వ తేదీ సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేపడుతున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు డి.కృష్ణ, బెజ్జంకి జగన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని యూనిట్ల పెన్షనర్లు అధిక సంఖ్యలో పాల్గొని, దీక్షను విజయవంతం చేయాలని కోరారు.

ప్రధాని మోదీ సభకు బీజేపీ నేతలు

మంచిర్యాలటౌన్: దేశ ప్రధాని నరేంద్రమోదీ శనివారం హైదరాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కోసం రాగా, జిల్లా నుంచి బీజేపీ నేతలు హైదరాబాద్‌కు తరలివెళ్లారు. సభకు తరలివెళ్లిన వారిలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ముల్కల మల్లారెడ్డి, బీజేపీ రాష్ట్ర రైతుసంఘం నాయకులు తమ్మినేని శ్రీనివాస్, నాయకులు మున్నారాజ్ సిసోడియా, తులా మధుసూదన్, లింగంపేట విజయ్‌కుమార్, సోమ ప్రదీప్ చంద్ర, దాస్య నాయక్, గిరిధర్‌లాల్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌టీపీ నాయకుల నిరాహార దీక్ష



దీక్షలో వైఎస్సార్‌టీపీ నాయకులు

మంచిర్యాలక్రైం: నిరుద్యోగుల, విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో శనివారం వైఎస్సార్‌టీపీ నాయకులు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కాసి సతీష్ మాట్లాడుతూ.. ప్రశ్నపత్రాల లీకేజీపై సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, నిరుద్యోగులకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హాస్టళ్లలోని విద్యార్థులకు మౌలిక వసతులు, నాణ్యమైన భోజనం అందించాలన్నారు.

పండ్లకు భలే గిరాకీ

- రంజాన్ మాసంతో పెరిగిన కొనుగోళ్లు
- ఖర్జూరాకు పెరిగిన డిమాండ్
- పండ్ల ధరలు పెరిగినా, ఆగని విక్రయాలు

సండే స్పెషల్



అమ్మకానికి ఉంచిన పండ్లు







మంచిర్యాలటౌన్: వేసవి కాలం వచ్చిందంటే చాలు అన్ని రకాల పండ్లు అందుబాటులో ఉంటాయి. వేడి తాపం నుంచి బయట పడేందుకు పండ్ల రసాలు ఎక్కువగా సేవిస్తుంటారు. ముస్లింలకు రంజాన్ మాసం అత్యంత పవిత్రమైంది. ఈ మాసంలో పలు రకాల పండ్లకు డిమాండ్ బాగా పెరుగుతుంది. ఇందులో ప్రత్యేకంగా ఖర్జూర పండుతో పాటు, కర్బూజ, అరటి పండు, తర్బూజ, యాపిల్స్, దానిమ్మ పండ్లు ఇలా అన్నింటికీ ప్రాధాన్యత ఇస్తారు. ముస్లింలు రంజాన్ ఉపవాస దీక్షను విరమించే సమయంలో ముందుగా ఖర్జూరా పండ్లతో పాటు మిగితా పండ్లను కూడా తింటారు. మిగితా రోజులకంటే ఈ మాసంలో పండ్ల వినియోగం అధికంగా ఉంటుంది. ధర కూడా అదే స్థాయిలో ఉంది. ప్రస్తుత మార్కెట్లో పండ్ల విక్రయాలు జోరందుకున్నాయి. ఖర్జూర పండ్లు కిలోకు 100, అరటి పండ్లు డజనుకు రూ.70, కర్బూజ కిలోకు రూ. 20, తర్బూజ కిలోకు రూ. 50, మామిడిపండ్లు కిలోకు రూ.70, గ్రేప్స్ కిలోకు రూ.60, యాపిల్స్ కిలోకు రూ.180, దానిమ్మ కిలోకు రూ.150, సంత్రలు కిలోకు రూ.80, పైనాపిల్ కిలోకు రూ.50, సపోట రూ.50, జామపండ్లు రూ.50గా ఉన్నాయి.

ఆరోగ్యానికి మేలు చేస్తాయనే

వేసవి కాలంలో శరీరం నుంచి చెమట రూపంలో నీరు బయటకు వెళుతుంటుంది. దీంతో పండ్లను నేరుగా గాని, జ్యూస్ రూపంలో గానీ తీసుకోవడం వల్ల శరీరానికి పండ్లలోని నీరు అంది శక్తిని ఇస్తుంది. జీర్ణ రసాలు ఉత్పత్తి అయి తిన్న పదార్థాలు సులభంగా జీర్ణమవుతాయి. కాలెయంపై ఒత్తిడి తగ్గడంతో చురుకుదనం ఏర్పడుతుంది.

గిరాకీ పెరిగింది



వేసవిలో పండ్లకు గిరాకీ ఎక్కువగా ఉంటుంది. రంజాన్ మాసం కూడా తోడవడంతో, ఈ నెలంతా గిరాకీ ఉంది. పండ్ల ధరలు పెరిగినా, గిరాకీ మాత్రం తగ్గడం లేదు. ముస్లింలతో పాటు, మిగితా వారు పండ్లను అధికంగా కొనుగోలు చేస్తున్నారు. కర్బూజ, తర్బూజ, పైనాపిల్, మామిడిపండ్లు, యాపిల్స్, జామ, గ్రేప్స్ ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు.

– అలీపాష, పండ్ల విక్రయందారు, మంచిర్యాల

ఆరోగ్యానికి మంచిది



రోజా ఉపవాసం ఉండడం వల్ల సాయంత్రానికి నీరసించి పోతాం. ఉపవాసం విడిచే ఇఫ్తార్ సమయంలో ఖర్జూర పండ్లతో పాటు, ఇతర పండ్లను ఎక్కువగా తీసుకుంటాం. దీంతో నీరసం పోయి, త్వరగా శక్తి పుంజుకుంటుంది. ఈ రంజాన్ మాసం పూర్తయ్యే వరకు ప్రతిరోజు సాయంత్రం పండ్లను పిల్లలు, పెద్దలు అధికంగా తింటారు. ధరలు కూడా ఎక్కువగానే ఉన్నా, పండ్లను తినడం ఆనవాయితీగా వస్తుంది.

– అబ్దుల్ సత్తార్, మంచిర్యాల



అరటిపండ్లు



కర్బూజ పండ్లు



మామిడిపండ్లు



సంత్రలు

అటెన్షన్ ప్లీజ్..

అధికారులూ.. ఇటు చూడరూ..!



భీమారం: మండలంలోని బూర్గుపల్లిలోని సేవాలాల్ దేవాలయం సమీపంలో మురుగునీరు నిలిచి అధ్వానంగా ఉంది. దోమలు, ఈగలు వ్యాప్తి చెంది భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. దుర్గంధం వెదజల్లుతోందని స్థానికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకొని, సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

సంబంధిత అధికారి : సతీష్‌రెడ్డి, ఎంపీవో ఫోన్ నంబర్ : 98483 84636



ఆర్‌కేపీలో రన్‌లో పాల్గొన్న క్రైస్తవులు

ఉత్సాహంగా ‘రన్‌ఫర్ జీసస్’

రామకృష్ణాపూర్: పట్టణంలోని కార్మికవాడల్లో శనివారం నిర్వహించిన ‘రన్‌ఫర్ జీసస్’ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. పట్టణంలోని వివిధ చర్చీల ఆధ్వర్యంలో నిర్వహించిన రన్‌లో పెద్దసంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు. ఏసుక్రీస్తు సిలువ మరణం పొంది మూడో రోజున సజీవుడిగా తిరిగిలేచిన శుభవార్తను ప్రజలకు తెలియజేసేందుకు ‘రన్‌ఫర్ జీసస్’ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. స్థానిక రాజీవ్‌చౌక్ నుంచి సూపర్‌బజార్ మీదుగా సీఎస్ఐ చర్చి వరకు రన్ నిర్వహించారు. క్రైస్తవ గీతాలు ఆలపిస్తూ క్రైస్తవ పెద్దలు, యువకులు, మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా ర్యాలీ చేపట్టారు.

మందమర్రిరూరల్: షాలోమ్ పాస్టర్స్ ఫెలోషిప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మందమర్రిలో ‘రన్‌ఫర్ జీసస్’ కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని పాలచెట్టు ఏరియాలో ప్రారంభమైన ప్రోగ్రాం పోలీస్‌స్టేషన్, పోస్టాఫీస్, కళ్యాణిఖని డిస్పెన్సరీ, మార్కెట్, సీఈఆర్ క్లబ్, రామన్ కాలనీ మీదుగా పాత బస్టాండ్ నుంచి ఏరియాలోని థండర్ చర్చి వరకు సాగింది. అసోసియేషన్ అధ్యక్షుడు ఏలియా మాట్లాడుతూ.. ఏసుక్రీస్తు మానవాళి నిత్యజీవం కోసం ప్రాణాన్ని పణంగా పెట్టి మూడో రోజు తిరిగి లేచాడనే విషయాన్ని ప్రజలకు తెలియజేయడానికి ‘రన్‌ఫర్ జీసస్’ ప్రోగ్రాం చేపట్టినట్లు తెలిపారు. అసోసియేషన్ నాయకులు, పాస్టర్స్ జాన్‌ప్రసాద్, జర్మియా, ఆనంద్, విజయ్, సల్మాన్, ఉపేందర్, సమూయేల్, యేసుపాదం, తిమోతి పాల్గొన్నారు.

లక్సెట్టిపేట: ఏసుక్రీస్తు పునరుత్థానుడైన సందర్భంగా మండలంలోని క్రైస్తవ భక్తులు స్థానిక ప్రజాప్రతినిధులు శనివారం ‘రన్‌ఫర్ జీసస్’ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక బస్టాండ్ నుంచి పురవీధుల్లో సీఎస్ఐ చర్చి వరకు ర్యాలీ చేపట్టారు. క్రైస్తవ భక్తులు పండుగను ఘనంగా జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో చర్చి ఫాదర్ కరుణాకర్, మున్సిపల్ చైర్మన్ నల్మాసు కాంతయ్య, వైస్ చైర్మన్ పొడేటి శ్రీనివాస గౌడ్, నాయకులు చాతరాజు రాజన్న, నూనె ప్రవీణ్ క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు.



మందమర్రిరూరల్: పాల్గొన్న పాస్టర్స్



లక్సెట్టిపేటలో పాల్గొన్న క్రైస్తవ భక్తులు

వీఓఏల సమస్యలు పరిష్కరించాలి



దండేపల్లి: నిరసన తెలుపుతున్న వీఓఏలు

దండేపల్లి: వీఓఏల సమస్యలు పరిష్కరించాలని మండల వీఓఏల సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ లక్ష్మి మండల సమాఖ్య ఎదుట మండలంలోని వీఓఏలు శనివారం శాంతియుత ఆందోళన చేపట్టారు. వీఓఏల సంఘం మండల అధ్యక్షురాలు అనంతలక్ష్మి మాట్లాడుతూ.. వీఓఏలకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించి, పీఆర్సీ అమలు చేయాలని, గౌరవ వేతనం నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమచేయాలన్నారు. ఎస్సై ప్రసాద్ అక్కడకు చేరుకుని వారికి నచ్చజెప్పారు. పదోతరగతి పరీక్షలు నడుస్తున్నందునా 144సెక్షన్ అమలులో ఉందని, ఎలాంటి ఆందోళన కార్యక్రమాలు చేపట్టొద్దని చెప్పడంతో ఆందోళన విరమించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎస్సైకి అందించారు.



మందమర్రిరూరల్: కేకే-5 గని మేనేజర్‌కు వినతి



తాండూర్: నల్లబ్యాడ్జీలతో కార్మికులు



రామకృష్ణాపూర్: ఆర్‌కే ఓసీలో నిరసన

బొగ్గు గనులపై నిరసనలు

మందమర్రిరూరల్/రామకృష్ణాపూర్/తాండూర్: సింగరేణిలోని నాలుగు బొగ్గు బ్లాకులను వేలం వేయడాన్ని వ్యతిరేకిస్తూ మందమర్రి ఏరియాలో, బెల్లంపల్లి ఏరియా గోలేటి వర్క్‌షాప్, ఆర్‌కేపీ గ్రూప్ గనులపై కార్మికసంఘాల ఆధ్వర్యంలో నాయకులు, కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పలువురు మాట్లాడుతూ.. సింగరేణిలోని నాలుగు బొగ్గు బ్లాకులను ప్రైవేటువారికి వేలం వేయకుండా సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్రం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్యపోరాటాలు సాగించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను కార్మికులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం గని మేనేజర్లకు వినతిపత్రం అందించారు. కార్యక్రమాల్లో ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ కార్యదర్శి సత్యనారాయణ, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపెల్లి సంపత్, ఏఐటీయూసీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు అక్బర్‌అలీ, ఏఐటీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షుడు ఇప్పకాయల లింగయ్య, ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ కార్యదర్శి ఎస్.తిరుపతి, ఉపాధ్యక్షుడు బయ్యు మొగిలి తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్/కాసిపేట: మందమర్రి ఏరియా కాసిపేట, కాసిపేట2 గనులపై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో, శ్రీరాంపూర్ ఓసీపీ రోడ్డుపై సీఐటీయూ ఆధ్వర్యంలో, శ్రీరాంపూర్ డివిజన్‌లోని పలు గనులపై ఏఐటీయూసీ నేతలు మోడీ తెలంగాణ పర్యటనను నిరసిస్తూ, కేంద్రప్రభుత్వం సింగరేణిలో బొగ్గు బ్లాక్‌లను ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. కార్యక్రమాల్లో బెల్లంపల్లి బ్రాంచి కార్యదర్శి దాగం మల్లేష్, వైస్ ప్రెసిడెంట్ బియ్యాల వెంకటస్వామి, పిట్ కార్యదర్శులు మీనుగు లక్ష్మినారాయణ, ఏఐటీయూసీ డెప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎస్కె బాజీసైదా, ఆర్కే 6 గని వద్ద కేంద్ర కార్యదర్శి ముస్కె సమ్మయ్య, ఆర్కే 7 గనిపై బ్రాంచీ సెక్రెటరీ కొట్టె కిషన్‌రావు, ఎస్సార్పీ 1గనిపై బ్రాంచీ సెక్రెటరీ ఎం.కొమురయ్య, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్‌కుమార్, సీఐటీయూ బ్రాంచీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కస్తూరి చంద్రశేఖర్, యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.



కాసిపేట: నల్లజెండాలతో సీపీఐ నాయకుల నిరసన



మందమర్రిరూరల్: అంబేద్కర్ విగ్రహానికి వినతి

సింగరేణి ప్రైవేటీకరణ కుట్రను తిప్పికొట్టాలి

- సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో నిరసన



సీసీసీ కార్నర్ జాతీయ రహదారిపై రాస్తారోకో

మందమర్రిరూరల్/తాండూర్/పాతమంచిర్యాల/కాసిపేట/నస్పూర్: సింగరేణి ప్రైవేటీకరణకు ప్రయత్నిస్తున్న కేంద్ర ప్రభుత్వం కుట్రను తిప్పికొట్టాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు కలవేణ శంకర్ పిలుపునిచ్చారు. సీపీఐ ఆధ్వర్యంలో పలు మండల కేంద్రాల్లో శనివారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. మోడీ గో బ్యాక్ అంటూ నినాదాలు చేస్తూ జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు. తెలంగాణ ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా, నేటికీ విభజనహామీలు అమలు కాలేదని ఆరోపించారు. కార్యక్రమాల్లో నస్పూర్‌లో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు కలవేణ శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు మేకలదాసు, మందమర్రిలో సీపీఐ పట్టణ కార్యదర్శి కామెర దుర్గరాజ్, పార్టీ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, తాండూర్‌లో సీపీఐ మండల కార్యదర్శి సాలిగామ సంతోష్, జిల్లా కేంద్రంలో సీపీఎం నాయకులు ప్రేంకుమార్, మహేష్, కాసిపేటలో సీపీఐ జిల్లాకార్యదర్శి రామడుగు లక్ష్మణ్, సీపీఐ, అనుబంధ సంఘాల నాయకులు ఉన్నారు.



కాసిపేటగనిపై నల్లబ్యాడ్జీలతో నిరసన



ఆర్కే 6 గనిపై ఏఐటీయూసీ నాయకులు



శ్రీరాంపూర్ ఓసీపీ వద్ద సీఐటీయూ నాయకులు



తాండూర్: రాస్తారోకో చేస్తున్న సీపీఐ శ్రేణులు



పాతమంచిర్యాల: సీపీఎం నాయకుల ఆధ్వర్యంలో

సాక్షి సినిమాలు



మంచిర్యాల	
జెమిని సినిమా స్క్రీన్ 1:	రావణాసుర/దసరా
జెమిని సినిమా స్క్రీన్ 2:	మీటర్/బలగం
శ్రీనివాస:	దసరా
వెంకటేశ్వర:	రావణాసుర
సీసీసీ	
దేవి:	మీటర్
తిరుమల:	రావణాసుర
లక్సెట్టిపేట	
మహానంద:	రావణాసుర
జన్నారం	
రాఘవేంద్ర:	దసరా
బెల్లంపల్లి	
రామకృష్ణ:	రావణాసుర
బాలాజీ:	దసరా
చెన్నూర్	
శ్రీనివాస:	రావణాసుర

- మంచిర్యాలటౌన్

విశ్వనాథ ఆలయ పాలకమండలి నియామకమెప్పుడో..?

మంచిర్యాలఅర్బన్: ఆలయాల ఆలనపాలన చూడటంతో పాటు అభివృద్ధిలో కీలకమైన పాలక మండళ్ల ఏర్పాటుపై సందిగ్ధత నెలకొంది. దేవుడికి జరిగే సేవల్లో ప్రధాన భాగస్వామ్యం ధర్మకర్తల మండలి సభ్యులే కావటంతో, ఆధ్యాత్మిక చింతన కలిగి దేవుడికి సేవ చేసుకోవాలనుకునే వారికి నిరాశ ఎదురవుతోంది. దాదాపు మూడేళ్ల గడిచినా మంచిర్యాల విశ్వనాథ ఆలయ కమిటీ చైర్మన్, ధర్మకర్తల సభ్యుల నియామకాలపై ఎటూ తేల్చకపోవటంతో నిరుత్సాహం నెలకొంది. ఆలయ పాలకవర్గం వ్యవహారంపై కోర్టులో ఉండటంతో గతేడాదిన్నర కాలంగా రెనోవేషన్ (మరమ్మతులు)కమిటీతో సరిపెట్టారు. అధికారాలు లేని కమిటీకి నియమితులైన చైర్మన్, సభ్యులు సంతృప్తి పరిచారు. జనవరి 4న రెనోవేషన్ కమిటీ గడువు కూడా ముగిసిపోయింది. అప్పటి నుంచి ఇటు పాలకవర్గం.. అటూ రెనోవేషన్ కమిటీ వేస్తారా ఎటూ తేలకుండాపోయింది.

కమిటీపై మల్లగుల్లాలు..?

స్థానిక విశ్వనాథ ఆలయ కమిటీ పాలకవర్గం మాటెలా ఉన్నా, రెనోవేషన్ కమిటీ నియామకంపై మల్లగుల్లాలు పడుతున్నారు. పాత కమిటీతో సరిపెడుతారా..? లేకా కొత్త కమిటీతో భర్తీ చేస్తారా అనేది తేలాల్సి ఉంది. మొదట్లో ఆలయ కమిటీ పాలకవర్గం నియామకం మాదిరిగా బీసీలకు కేటాయిస్తారా..? లేదా ఇతరత్రా వారిని నియమిస్తారా అనే చర్చా లేకపోలేదు. ఇప్పటివరకు కొనసాగుతన్న సామాజికవర్గం కాకుండా ఇతరత్రా వారికి కేటాయిస్తారనే ప్రచారం సాగుతోంది. ఎన్నికల నేపథ్యంలో కమిటీ కూర్పులో ఆచితూచి అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. రెనోవేషన్ కమిటీలో చైర్మన్ నియామకం లేనప్పటికీ నామమాత్రమైన కమిటీలో కూడా చోటు దక్కించుకునేందుకు ఆశావాహులు తమకే కావాలనే పట్టుబడుతున్నారు. ఓ వైపు ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్దీ మార్కెట్ కమిటీ, విశ్వనాథ ఆలయ కమిటీపై ఆశలు పెట్టుకున్న ఆశావహుల్లో ఉత్కంఠ, అసంతృప్తి నెలకొంది. తెరపైకి రోజుకోపేరు వస్తుండటం. ఇప్పటికే మూడు నెలలు గడిచిపోవటంతో అసలు వేస్తారా.. లేదా సందిగ్ధత నెలకొంది. నలుగురు కలిస్తే చాలూ మార్కెట్ కమిటీ, విశ్వనాథ ఆలయ కమిటీపై చర్చ సాగుతోంది.